


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

బుధవారం 08, నవంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## ప్రజలు సంతలో గొర్రెలు కాదు

# కేసీఆర్..!

- వారికి ఎవరిని నమ్మాలో తెలుసు..
- నన్ను ఓడించేందుకు 100కోట్లు కందాలకు పంపించావ్
- ప్రజల దగ్గర దోచుకున్నదాన్నే వారికి తిరిగి పంచుతున్నావ్
- ఖమ్మం రూరల్ మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి

**ఖమ్మం రూరల్-కెరటం న్యూస్:**

ప్రజలను సీఎం కేసీఆర్ సంతలో గొర్రెల్లా భావిస్తున్నాడని... కానీ ఆ ప్రజలకు ఎవరిని నమ్మాలో... ఎవరి పక్షాన ఉండాలో తెలుసునని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లగూడెం, బారుగూడెం, ఆరెంపుల, చింతపల్లి గ్రామాల్లో ఎన్నికల మిగతా 2లో..





## నీకు ఓటు వేసినోడికే

# ఓటు ఉండాలా?

- నీకు వేస్తే మంచి ఓటు.. లేదంటే దొంగ ఓట్లా
- మతి భ్రమించి మాట్లాడుతున్న తుమ్మల నాగేశ్వరరావు
- ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నీకు ఓటు వేసినోడికే ఖమ్మంలో ఓటు ఉండాలా... వేరే వాడికి ఓటు ఉండొద్దా అని ఖమ్మం బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరం 12, 13వ డివిజన్ శ్రీనగర్ కాలనీ నందు రాయల శేషగిరి రావు, జక్కంపూడి వీరభద్రం, నలజాల రవి అధ్వర్యంలో ఎర్పాటు చసిన ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ మాట్లాడారు. నీకు ఓటు వేస్తే అది మంచి ఓటు.. వెయ్యకుంటే అది దొంగ ఓటా అంటు కాంగ్రెస్ అభ్యర్థి మిగతా 2లో..

# పాలేరులో గెలుపే లక్ష్యంగా కందాల ప్రచారం

- పలు గ్రామాల్లో బీఆర్ఎస్‌లోకి వెల్లువలా చేరికలు
- ఎమ్మెల్యే కందాళ కుటుంబ సభ్యులుపైతం ఇంటింటి ప్రచారం
- బీఆర్ఎస్ పథకాలే నా గెలుపునకు శ్రీరామ రక్ష: కందాళ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పాలేరులో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి ప్రచారంలో ముందుకెళుతున్నారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణితో పాటు ఆయన కుమార్తెలు దీపిక, దీప్తి ప్రజల్లోకి వెళ్తూ ఓటర్లను కలుస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి కందాళకు ఓటు వేయాలని కోరుతున్నారు. గ్రామ గ్రామాల సమావేశాలు పెడుతూ, ర్యాలీలు, ప్రదర్శలు చేస్తూ ఓటర్లను కలిసి గడిచిన ఐదేండ్లలో ఎమ్మెల్యే కందాళ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ రాబోవు ఐదేండ్లలోనూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతారని అభయం ఇస్తూ పాలేరులో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నా రు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో వివిధ పార్టీలనుండి బీఆర్ఎస్‌లోకి చేర్చుకుంటూ వారి ప్రచారాన్ని ముందుకు తీసుకెళుతున్నారు.

**నియోజకవర్గంలో వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు..**

తిరుమలాయపాలేం మండలం బీరోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 కుటుంబాలు ఎమ్మెల్యే కందాళ అభివృద్ధికి,వ్యక్తిగత సహాయ సహకారాలకు ఆకర్షితుల్కె ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామ వార్డు మెంబర్ నేతకాని దేవ కర్ణ-సురేష్, దామల స్పందన-సుధీర్ రెడ్డితో పాటుగా 44 కుటుంబాలు ఎమ్మెల్యే కందాళ సంక్షేమం-అభివృద్ధికి ఆకర్షితుల్కె ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తిరుమలాయపాలేం మండలం మహ్మదాపురాం గ్రామ పంచాయతీ పరిధి బోడ తండాకి చెందిన 5 కుటుంబాల సభ్యులకు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా చెందిన మిగతా 2లో..

## ప్రజలు సంతలో గొర్రెలు కాదు
# కేసీఆర్..!

(మొదటిపేజీ తరువాయి..)

ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ... ఓట్లు అభ్యర్థిస్తూ... కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ముందుకు సాగారు. ప్రతి గ్రామంలోనూ పొంగులేటికి ఘనస్వాగతం లభించింది. సీపీఐ శ్రేణులు కూడా కాంగ్రెస్ కు మద్దతుగా ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో పొంగులేటి ప్రసంగిస్తూ నన్ను ఓడించేందుకు కేసీఆర్ కందాల ఉపేందర్ రూ.100కోట్లు పంపించాడని ఆరోపించారు. ప్రజల దగ్గర దోచుకున్నదాన్నే వారికి తిరిగి పంచేందుకు బీఆర్ఎస్ సిద్ధమయ్యాయిందన్నారు. లక్ష కోట్లు దోచుకున్న నామమాత్రపు సొమ్మును ప్రజలకు పంచుతున్నారని ఆరోపించారు. అవి ప్రజలవేనని వాటిని తీసుకుని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి దీవించాలని కోరారు. శీనన్నగా నన్ను ఎంతగానో అభిమానిస్తున్నారో... అంతకు మించిన ఆధారాభిమానాలు వారిపై తనకు ఉన్నాయని ప్రజలను ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబి స్వర్ణకుమారి, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, బండి జగదీష్, బైరు హరినాథ్ బాబు, కన్నెటి వెంకన్న, గరిక పాటి వెంకట్రావ్, శివా రెడ్డి, చింతమల్ల పద్మ, ముత్యం చిన్న కృష్ణారావు, మాదాల తిరుపయ్య, సత్తి ఉప్పలయ్య, మారుతి వెంకన్న, ధనియాకుల మహేష్, మల్లిఖార్జున్, మారుతి ఉపేందర్, భట్టా బాబు, చింతమళ్ల రవి, బండి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## నీకు ఓటు వేసినోడికే
# ఓటు ఉండాలా?

(మొదటిపేజీ తరువాయి..)

తుమ్మల పై పువ్వాడ ఫైర్ అయ్యారు. భారత రాజ్యాంగ ప్రకారం 18సంవత్సరాలు నిండిన ఎవరైనా ఓటు హక్కు ను తమకు అనుకూలమైన చోట వినియోగించుకునే అవకాశం ప్రతి పౌరుడికి ఉందన్నారు. మాకు మమత మెడికల్ కళాశాల ఉన్నందున కొత్తగా చేరిన విద్యార్థులు 18సంవత్సరాలు నిండిన వారు తొలి సారి ఓటు వచ్చిన వారు ఇక్కడ హాస్టల్‌లో ఐదేళ్లు ఉంటారు కాబట్టి వారి ఇష్ట ప్రకారం వారు ఇక్కడ ఓటు ను నమోదు చేసుకున్నారన్నారు. అది వారి వ్యక్తిగత ఇష్టం.. కావాలి అనుకుంటే ఇక్కడే నమోదు చేసుకుంటారు.. వొద్దు అనుకుంటే నమోదు చేసుకోరు అని స్పష్టం చేశారు. దీన్ని సాకు గా చూపి మమత ఆసుపత్రి లో 3వేల ఓట్లు ఉన్నాయని అవివేకం, సిగ్గులేకుండా మాట్లాడటం సరైంది కాదన్నారు. నీకు ఓటు వేస్తే మంచి ఓటు లేదంటే అది దొంగ ఓటు అవుతుందా అని ప్రశ్నించారు. కేవలం కక్ష పూరితంగానే మమత లో విద్యార్థులు నమోదు చేసుకున్న ఓట్లను కొందరు వ్యక్తులను పోగేసి ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశారని అన్నారు.

ఖమ్మంలో గెలవడం కోసం వ్యక్తిగత దూషణలకు దిగి అదంపాతాళానికి దిగజారిపోతున్నావు.. నాలాంటి యువకుడు, ఉత్సాహ వంతుడు, పువ్వాడ నాగేశ్వరరావు కుమారుడు అజయ్ ని ఒడించించడానికి అబద్ధాలు ప్రచారం చేస్తున్నావని వ్యాఖ్యానించారు. ఓటమి నీ కళ్ళ ఎదుట కనిపించే సరికి ప్రస్తేషన్ ఫ్రస్టేషన్ ను తట్టుకోలేక నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నావు అని ధ్వజమెత్తారు. నీకు 40ఏళ్లు అనుభవం ఉంది అంటు చెప్పుకుంటున్న నువ్వు దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన పని అని విమర్శించారు. నీ అనుభవంతో ప్రజలను ఒప్పించుకో.. మెప్పించుకో ఓట్లు వేయించుకో.. గెలవలేము అని తెలిసి ఇలా వ్యక్తిగత ఆరోపణలు చేసి నీ స్థాయిని నువ్వే దిగజార్చుకుంటున్నావు.. బట్ట కాల్చి మొహం మీద వేస్తా.. బురద జల్లుత కడుక్కో అంటే సరిపోదు వీటన్నిటికీ నువ్వు సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. నువ్వు చేసే పిచ్చి ప్రేలాపనలు, పిచ్చి పుస్తకాలపై న్యాయపోరాటం చేస్తా.. నువ్వు చేసిన అసత్య ఆరోపణలన్నీ జవాబు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నా మీద నిందలు, ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మి నీకు ఓట్లు వేస్తారని భ్రమ పడుతున్నావు... ఎవన్ని ప్రజలు నమ్మరు.. ప్రజలు అన్ని తెలుసు.. నేను ఇక్కడి బిడ్డను ఇక్కడే ఉన్న.. ప్రజలతో ఉన్న.. అజయ్ అంటే ఎంతో వాళ్లకు తెలుసు.. నన్ను కడుపులో పెట్టుకుని సాదుకుంటారు అని అన్నారు. నువ్వు చెప్పే మాటలు, ఆరోపణలు వారు నమ్మకపోగా నిన్ను చిత్తు చిత్తు గా ఓడించడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ లు కొత్తపల్లి నీరజ, చిరమామిళ్ళ లక్ష్మీ నాగేశ్వర రావు, మారగాని సుదర్శన్, రామారావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ పాఠశాల అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరం స్టేషన్ రోడ్ లోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ నందు పాఠశాల యాజమాన్యం మతిన్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి మునుపెన్నడూ జరగలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే ఇన్ని కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని, వాటన్నిటిని ప్రజల కోసమే ఖర్చు చేశామని అన్నారు. నేను ఇక్కడి బిడ్డను, ఇక్కడే



పుట్టిన, ఇక్కడే పెరిగిన భవిష్యత్ లో కూడా ఇక్కడే ఉంటానని అన్నారు. నేను చేసిన అభివృద్ధి మొత్తం నేనే చేశానని కాంగ్రెస్ అభ్యర్థి సిగ్గులేకుండా చెప్పుకోవడం బాధాకరం అన్నారు. నేను చేశాను అని ఎలా చెప్పగలుగుతున్నాదో ప్రజలు గమనించాలి అన్నారు.ఇదే అభ్యర్థి గతంలో నా చేతిలో ఓడిపోయి పాలేరు పోయాడు. అక్కడ ప్రజలు కూడా ఓడగొడితే హైద్రాబాద్ పారిపోయాడు.. గడచిన ఐదేళ్లుగా కాంగ్రెస్ అభ్యర్థి ఖమ్మం చాయాల్లో కూడా లేదు.. మరి ఏ విధంగా అభివృద్ధి చేశాడు.. నిధులు ఎవరు ఇచ్చారు అన్న సోయి కూడా లేకుండా మాట్లాడుతున్నాడు అని అన్నారు. కేవలం అధికార దాహంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మోసం చేస్తున్నదే తప్ప ఇక్కడ ప్రజల పై ప్రేమ, అభివృద్ధి పై తపన లేదన్నారు. పైన కేసీఅర్ గారు మళ్ళీ ముఖ్యమంత్రి కాబోతాఉన్నారని, మన ఈ అభివృద్ధి ఇంకా మూడింతలు కావలి అంటే మళ్ళీ కచ్చితంగా ఇక్కడ కూడా బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల మ్యానేజ్మెంట్ అద్యక్షుడు రాం చందర్, గొల్లపూడి రాం ప్రసాద్, ఉపాద్యాయులు, సిబ్బంది ఉన్నారు.

# పాలేరులో గెలుపే లక్ష్యంగా కందాల ప్రచారం



(మొదటిపేజీ తరువాయి..)

యువత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా 14 మందికి,పార్టీ కండువా కప్పి కందాళ, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి పార్టీలోకి ఆహ్వానించారు. నేలకొండపల్లి కి చెందిన 21 కుటుంబాలు ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం నేలకొండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన 21 కుటుంబాలు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

### బీఆర్ఎస్‌దే మళ్లీ విజయం: కందాళ

రాబోవు ఎన్నికల్లో మరోమారు బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామంలో ఎన్నికల ప్రచారం చేసిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజలకు గత ఐదే ఏళ్లుగా అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను, వివరిస్తూ మళ్ళీ అధికారంలోకి వచ్చాక, చేపట్టే కార్యక్రమాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పాలేరు నియోజకవర్గ ఎన్నిక సమన్వయకర్త బీఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదాశివాపురం గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కోరారు. రానున్న రోజుల్లో గ్రామంలోని దళిత సోదరులందరికి దళిత బంధు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగింది. ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. రామచంద్రాపురం గ్రామంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాలేరు నియోజకవర్గ జై తెలంగాణ రిపోర్టర్ గంజికుంట్ల వెంకన్న తల్లి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని, వారి స్వగృహం చెన్నారం గ్రామంలో భద్రమ్మ చిత్ర పట్టానికి పూలువేసి, నివాళులర్పించారు. తిరుమలాయపాలేం మండలం జూపేడ గ్రామానికి చెందిన 18 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం కూసుమంచి మండలం కిష్టాపురం, తురకగూడెం, పోచారం గ్రామాల్లో మన పాలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి తరుపున ఆయన కుమార్తె కందాళ దీపిక గారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



# బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

- మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు
- పెద్ద ఎత్తున మదన్ లాల్‌కు మద్దతు తెలుపుతున్న ప్రజలు
- గండగలపాడులోనూ ఘన స్వాగతం



వైరా,కెరటం న్యూస్

. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ అన్నారు. మంగళవారం వైరా మండలంలో స్నానాల లక్ష్మీపురం, ముసలమడుగు, కొండకుడిమ, ఖానాపురం, గోవిందపురం ,గన్నవరం ,దాచాపురం, లింగన్నపాలెం గ్రామాల్లో మదన్ లాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలకు వచ్చిన వైరా నియోజకవర్గ బిఆర్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ కు అడుగడుగున పెద్ద ఎత్తున ప్రజలు ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి నుదుట కుంకుమ దిద్దారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో మదన్ లాల్ పూజలు నిర్వహించారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయని ఆయన అన్నారు. అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కిందని తెలిపారు .తండాలను దళితవాడలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే, ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ వాటర్ ట్యాంక్ అందించడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించి పల్లె ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టడంతో పాటు పెద్ద ఎత్తున కాలుష్య నివారణ కోసం హరితహారం కార్యక్రమాన్ని ఒక పండగలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ ది . ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వదించి వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నన్ను నియమించడం జరిగిందని మీలో ఒకడిగా మీ కుటుంబ సభ్యులుగా ఉంటున్న నన్ను ఈ నెల 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు.



### గండగలపాడులో మదన్ లాల్‌కు ఘన స్వాగతం

వైరా,కెరటం న్యూస్: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డు గండలపాడు లో మంగళవారం వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ కు గండగలపాడు ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. గ్రామ సమీపంలోని సాయిబాబా ఆలయంలో ఆంజనేయ స్వామి ఆలయంలో మదన్ లాల్ పూజలు నిర్వహించారు. మదన్ లాల్ కు మహిళలు పెద్ద ఎత్తున హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం గండలపాడులో పర్యటించిన మదన్ లాల్ ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలిసి మాట్లాడుతూ వైరా నియోజకవర్గ బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా కారు గుర్తుపై పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి అండగా ఉండి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఎంతోమంది నాయకులు వస్తూ పోతూ ఉంటారని కానీ ఎప్పుడూ ఒకే విధంగా ఉంటూ నిత్యం మీ మధ్యలోనే ఉండి మీకు సేవ చేస్తానని అన్నారు. రైతుబంధు రైతు బీమా అందించి వ్యవసాయ రంగానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేశారని తెలిపారు .మరోసారి తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ పథకాలు అందించి ముందుకు పోయేందుకు ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను మూడోసారి చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ..కేసీఆర్ వస్తేనే సంక్షేమం జరుగుతుందని ఆయన తెలిపారు.

# కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించండి

- మీ ఇంటి వాడిగా అండగా ఉంటా
- మళ్లీ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే
- చింతకాని మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్ గారి దళిత బంధు
- లింగాల కమల్ రాజు వెళ్లిన ప్రతి గ్రామంలో హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికిన మహిళలు, గ్రామస్తులు

చింతకాని,కెరటం న్యూస్

కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని తద్వారా మధిర నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు గారు కోరారు.. మంగళవారం నాడు ఉదయం చింతకాని మండలంలోని వందనం, కోదుమూరు, రాఘవపురం, లచ్చగూడెం, నేరడ, చింతకాని గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గారి తో కలిసి ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు అందించే గెలుపు తో మీ ఇంటి వాడిగా అందరికీ అండగా నిలబడతానన్నారు. ఇక్కడ ప్రజల ఓట్లతో గెలిచి రాజకీయ లబ్ధి కోసం హైదరాబాదులో ఉండే ఎమ్మెల్యే కావాలో లేదా మీ మధ్యనే ఉంటూ మధిర లో అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కావాలో నిర్ణయించుకోవాలన్నారు. చింతకాని మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసీఆర్ గారి దళిత బంధు పథకం దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. దళిత బంధు పథకం కింద ఆర్థిక భరోసా కల్పించి మీకు అందరికీ అండగా నిలిచిన కేసీఆర్ గారికి కారు గుర్తుపై ఓటు వేసి మద్దతుగా నిలవాలన్నారు. మళ్లీ తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ బీఆర్ఎస్ అని అందులో మధిర ప్రజల భాగస్వామ్యం ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాయన్నారు.. అభివృద్ధి, సంక్షేమంలో భారతదేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, దళిత బందు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ అన్నారు... కోతలు లేకుండా 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని ఏ సమయంలో రైతులకు ఉచిత విద్యుత్తు అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. ఎన్నికల సమయంలో వచ్చి మోసపు మాటలు చెప్పే కాంగ్రెస్ వాళ్ళ మాటలను నమ్మి ఓటేస్తే మరల కష్టాలను కొనితెచ్చుకున్న వాళ్ళమవుతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాల్లో వైకుంఠధామాలు, డంపింగ్ యార్డు లు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పట్టణాల తో పాటుగా పరిశుభ్ర వాతావరణం ఉండాల ని ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ను అందించి చెత్త సేకరణ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు.. పకృతి వనా లు, క్రీడా ప్రాంగణాలు సహా సీసీ రోడ్ల నిర్మాణం ఇలా ఎన్నో మౌలిక సదుపాయాలను గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.. అయా గ్రామాల్లో ప్రచారం నిర్వహించేందుకు లింగాల కమల్ రాజు గారు గ్రామానికి చేరుకోగానే పెద్ద ఎత్తున మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు





## మెచ్చాను మంచి మెజార్టీతో గెలిపించాలి: నామ



అశ్వారావుపేట,కెరటం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు ప్రజలు మద్దతుగా నిలిచి బ్రహ్మరథం పడుతున్నారని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేటలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుతో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ నామ ఈ సందర్భంగా అశ్వారావుపేట లో జరిగిన విలేకరుల సమావేశం లో మెచ్చాతో కలసి మాట్లాడారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, మూడోసారి కెసిఆర్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలు చేసిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందన్నారు. రైతు బంధు పథకం పెట్టి 73 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం ఒక చరిత్ర అన్నారు. దాదాపు రైతులకు సంబంధించి వివిధ పథకాల కింద లక్ష కోట్ల వరకు ఖర్చు చేశారని చెప్పారు. యావత్ రైతాంగం మొత్తం కెసిఆర్ కు అండగా ఉందన్నారు.

## మారుమూల గ్రామాల్లో తెల్లం వెంకట్రావు ఎన్నికల ప్రచారం

కెరటం న్యూస్ నవంబర్ 7 దుమ్ముగూడెం: భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు మంగళవారం దుమ్ముగూడెం మండలంలో మారుమూల గ్రామాలలో పర్యటించి ఆదివాసీ ప్రజలను ఓటు అభ్యర్థించారు ఈ పర్యటనలో చింతగుప్ప సుజ్ఞానపురం పైడిగూడెం లింగాపురం గౌరారం పైడాకుల మడుగు గ్రామాలను విస్తృతంగా పర్యటించి ఆదివాసి గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు అందించిన రైతుబంధు రైతు బీమా అమలు చేస్తున్న, కళ్యాణ లక్ష్మి వంటి పేద ప్రజలకు ఉపయోగపడి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారి బి.ఆర్.ఎస్ పార్టీ గుర్తు కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు





# కలిసి నడుద్దాం బీఆర్ఎస్‌ను ఓడిద్దాం

**– సీపీఐ సమావేశానికి హాజరై మద్దతు కోరిన పొంగులేటి**

ఖమ్మం-కెరటం న్యూస్:

కాంగ్రెస్, సి.పి.ఐ పార్టీల నిర్ణయం మేరకు కలిసి నడుద్దామని మాయల మరాఠీగా పేరొందిన కే.సి.ఆర్ ను, బి.ఆర్.ఎస్ ను ఓడిద్దామని మాజీ ఎం.పి. పాలేరు నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపు నిచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలలో కాంగ్రెస్, సీపీఐ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. సి.పి.ఐ పాలేరు నియోజకవర్గ సమావేశం మంగళవారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో జరుగుతుండగా అక్కడకు చేరుకొని మద్దతు కోరారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులు నెలకొన్నాయని బి.ఆర్.ఎస్ ను తప్పక ఓడించాల్సిన పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీలో చేరి పాలేరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్నామన్నారు. సి.పి.ఐ, కాంగ్రెస్ ఉమ్మడిగా పోటీచేస్తున్న నేపధ్యంలో ప్రతి నియోజకవర్గం, ప్రతి గ్రామంలోను ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకొని ఐక్యంగా ముందుకు పోవాలని పొంగులేటి కోరారు. కేసీఆర్ ధనబలంతో ముందుకొస్తున్నాడని, దానిని ఎదరించి నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి పోటీచేస్తున్న నేపథ్యంలో ఆయన గెలుపు కోసం తన శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కొత్తగూడెంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉన్నదని తొలుత తాను పోటీచేయాలని భావించానని, జిల్లా రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పాలేరుకు వచ్చానని ఆయన తెలిపారు. అదృష్ట వశాత్తు ఉమ్మడి అభ్యర్థిగా కొత్తగూడెం నుంచి సాంబశివరావు పోటీచేయడం సంతోషకరమని ఐక్యతను చాటి మొత్తం జిల్లాలోని 10 స్థానాలలో గెలిచి సి.పి.ఐ, కాంగ్రెస్ సత్తాచాటాలని పొంగులేటి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసాని లక్ష్మినారాయణ, లేళ్ళ వెంకటరెడ్డి, సి.పి.ఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, దండి సురేష్, మహ్మద్ మౌలానా, సిద్దినేని కర్ణకుమార్, అజ్మీర రామ్మూర్తి, కర్నాటి బానుప్రసాద్, మిడికంటి వెంకటరెడ్డి, పుచ్చకాయల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక గాంధీ రోడ్ షో నిర్వహించుకుందాం

**– నాయకన్ గూడెం కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

కూసుమంచి-కెరటం న్యూస్:

పాలేరులో పొంగులేటి శీనన్న భారీ మెజారిటీ, ఇతర చోట్ల కాంగ్రెస్ అభ్యర్థుల విజయాలను కాంక్షిస్తూ కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ త్వరలో రోడ్ షో కి వస్తారని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి తెలిపారు. నాయకన్ గూడెంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రియాం క గాంధీ రోడ్ షో జిల్లా సరిహద్దు అయిన నాయకన్ గూడెం, పాలేరు మీదుగానే మొదలవుతుందని ప్రకటించారు. అనంతరం వార్డు సభ్యులు లిక్కి వెంకటమ్మ, నరసయ్య దంపతులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంకా చేరిన వారిలో కాంచని గురవయ్య, ఎండ్లపల్లి ఉపేందర్, రావుట్ల సాయి, కాంతయ్య, శంకర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో భీష్మ చారి, లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, బ్రహ్మాచారి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలే

# ప్రజలకు శ్రీరామరక్ష

- అమ్మ..'హస్తమే' మన నేస్తం..
- పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి..
- మధిర పట్టణ అభివృద్ధి భట్టి విక్రమార్క తోనే సాధ్యం
- భట్టి విక్రమార్క గెలిపే మధిర అభివృద్ధికి మలుపు..
- ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్‌కి అండగా నిలవండి
- మధిర 18 వార్డులో ఇంటింటి ప్రచారంలో నందిని విక్రమార్క
- 18 వ వార్డులో అడుగడుగున మల్లు నందినికి ఘన స్వాగతం



మధిర, కెరటం న్యూస్

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష లాంటివని సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు మంగళవారం మధిర పట్టణంలోని 18వ వార్డులో ఆమె స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు మహిళ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసిన ఆమె అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమం జరుగుతుందని అన్నారు మధిర పట్టణాన్ని మధిర నియోజకవర్గం అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే బట్టి విక్రమార్క దేనని కాంగ్రెస్ పార్టీ హాయంలోనే సుమారు 1800 కోట్లతో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ప్రజలకు వివరించారు. మహిళల అభ్యున్నతికి వారి సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భట్టి విక్రమార్క గెలిపించాలని ఆమె కోరారు. ప్రచారంలో పాల్గొన్న ఆమెకు పెద్ద ఎత్తున వార్డు ప్రజలు సాదర ఆహ్వానం తెలిపారు.



## భట్టి నామినేషన్ సభకు

# వేలాదిగా తరలిరండి

**మల్లు నందిని విక్రమార్క**

ఖమ్మం బ్యూరో(మధిర), కెరటం న్యూస్

మంగళవారం మధిర పట్టణంలో భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయం నందు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క మల్లు భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమం పై పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈనెల 9వ తేదీ గురువారం మధ్యాహ్నం 12 గంటలకు మల్లు భట్టి విక్రమార్క గారు నామినేషన్ దాఖలు చేస్తారు.. అనంతరం మూడు గంటలకు పివిఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఇందిరమ్మ సభా ప్రాంగణంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనది. కావున మధిర మండల, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తమ అభిమాన నాయకుడు మల్లు భట్టి విక్రమార్క బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లు భట్టి విక్రమార్క తనయుడు యువ నేత సూర్య విక్రమాదిత్య మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్ కుమార్, నిడమనూరు వంశీ, టివి రెడ్డి, దేవి శెట్టి రంగారావు, చావలి రామరాజు, మొండితోక సుధాకర్, కోన నరసింహారావు పట్టణ కాంగ్రెస్ నాయకులు బిట్రా ఉద్దండయ్య, బొల్లెద్దు రాజేంద్ర, తలుపుల వెంకటేశ్వర్లు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, పగిడిపల్లి డేవిడ్, పుట్ట పుల్లారావు మొదలగువారు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీల హక్కుల కోసం పోరాడే
# సీపీఎం అభ్యర్థిని గెలిపించండి
### కారం పుల్లయ్య గెలుపు కోసం విస్తృత ప్రచారం

**కెరటం న్యూస్ నవంబర్ 7 దుమ్ముగూడెం:**

వలస ఆదివాసీల హక్కుల కోసం పోరాడుతామని సిపిఎం అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి వలస ఆదివాసీలకు విజ్ఞప్తి చేశారు సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్య కు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూ మంగళవారం బక్కచింతలపాడు ఆదివాసి గ్రామంలో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పరచుకొని జీవనం సాగిస్తున్న వలస ఆదివాసీలు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని వారికి ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని విద్య వైద్యం వ్యవసాయ అభివృద్ధి తదితర సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఆదివాసీల సంక్షేమానికి అభివృద్ధికి సిపిఎం కట్టుబడి ఉందని తాము గెలిస్తే అసెంబ్లీ వేదికగా వలస ఆదివాసీల సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతామన్నారు పులిగుండాల కుర్నపల్లి ఎర్రబూరు గ్రామాలలో సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం తో పాటు సభలు సమావేశాలు నిర్వహించారు ఈ సభల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ పార్టీ మండల కార్యదర్శి కారం నరేష్ మాట్లాడారు అమ్ముడు పోయే వారిని కాకుండా ఆదివాసీల హక్కుల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు నియోజకవర్గ వ్యాప్తంగా 30 వేల ఎకరాల పోడు భూములు పంచి వాటికి హక్కు పత్రాలు సాధించిన ఏకైక పార్టీ సిపిఎం అని గుర్తు చేశారు వ్యవసాయ కూలీలుగా ఉన్నరై ఆదివాసీలను రైతులుగా మార్చిన చరిత్ర సిపిఎం కి మాత్రమే సాధ్యమని పేర్కొన్నారు జీవో నెంబర్ మూడు పునరుద్ధరణ ఏజెన్సీ డీఎస్సీ సాధన గిరిజన చట్టాల అమలు తదితర విషయాల్లో సిపిఎం నిబద్ధత పోరాడుతుందని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓటు వేసి సిపిఎం అభ్యర్థిని గెలిపించడం ద్వారా ఆదివాసీ హక్కుల రక్షణతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు కొత్తపల్లి ఆనంద కాలనీ గ్రామాల్లో సిపిఎం మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు పామర్ బాలాజీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు గోదావరి ముంపు బాధితులకు ఇల్లు ఇళ్ల స్థలాలు రావాలంటే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని కోరిక నిర్వాసితులకు నష్టపరిహారం కోసం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థికి ఓట్లు వేయాలని అభ్యర్థించారు సిపిఎం ని గెలిపించడం ద్వారా అన్ని కులాల్లో ఉన్న పేదలకు సంక్షేమ పథకాలు ఎటువంటి పైరవీ లేకుండా లంచాలు లేకుండా గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తామని తద్వారా అసలైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు సిపిఎం అభ్యర్థిని గెలిపించడం ద్వారా చర్ల మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవడం సాధ్యమవుతుందని అందుకోసం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు గుంపెనగుడం కేశవాపురం గ్రామాలలో సిపిఎం మండల కమిటీ సభ్యురాలు పొడుపుగంటి సమ్మక్క జిల్లా కమిటీ నాయకులు కొమరం కాంతారావు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు 8వ తేదీన సిపిఎం అభ్యర్థి నామినేషన్ సందర్భంగా భద్రాచలంలో భారీ ర్యాలీతో పాటు బహిరంగ సభ ఉంటుందని సిపిఎం అభిమానులు పోటీ సాగుదారులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సిపిఎం నాయకులు వీరయ్య మండల కమిటీ సభ్యులు శ్యామల వెంకటేశ్వర్లు సిపిఎం నాయకులు తాటి కన్నారావు కారం అయిత కారం రాజు కారం మంగయ్య సోడి మంగయ్య కుంజా రాజబాబు ఇరపసత్యం రమేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు






## సీపీఎం నుంచి 20 కుటుంబాలు
# బీఆర్ఎస్‌లో చేరిక

**కెరటం న్యూస్ నవంబర్ 7 దుమ్ముగూడెం:**

త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం రూపొందుకున్న వేళ బి ఆర్ఎస్ పార్టీలో వివిధ పార్టీల నుండి అనేక కుటుంబాలు చేరిక వెల్లువలా కొనసాగుతూనే ఉంది తాజాగా మంగళవారం దుమ్ముగూడెం మండలం పైడాకుల మడుగు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు కుంజా.నాగయ్య బి ఆర్ ఎస్ తీర్థం పుచ్చుకోగా ఆయనతోపాటు ఆ పార్టీకి చెందిన 20కుటుంబాలు బి ఆర్ ఎస్ పార్టీలో చేరాయి బి ఆర్ ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం.వెంకట్రావు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా పైడాకుల మడుగు గ్రామానికి వెళ్లిన సందర్భంలో ఆయన సమక్షంలో పార్టీలో చేరికలు జరిగాయి డాక్టర్ తెల్లం వెంకట్రావు పార్టీలో చేరిన వారికి బి ఆర్ ఎస్ పార్టీ కండువాలు కప సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీలో చేరిన కుటుంబాలు సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చేయడంతో పాటు ఆదివాసి గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతులు ఏర్పాటుకు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అన్నె.సత్యనారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కణితి.రాముడు, అధికార ప్రతినిధి ఎండీ. జానీ పాషా, ఎంపీపీ రేసు లక్ష్మి, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ,సర్పంచ్ సోడి జ్యోతి, ఉపద్యక్షులు తునికి కామేష్,కొండపల్లి నరేంద్ర,తదితరులు పాల్గొన్నారు.



## భట్టి నామినేషన్‌ను విజయవంతం చేయండి
### - మీడియా సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులు

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:**

మధిర అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఈనెల 9 న గురువారం ఉదయం 11 గంటల 45 నిమిషాలకు నామినేషన్ వేయనున్నట్లు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భట్టి విక్రమార్క నామినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, గురువారం ఉదయం 9 గంటలకి కార్యకర్తలందరూ మధిర క్యాంప్ కార్యాలయానికి రావాలని సూచించారు.అనంతరం ర్యాలీగా బయలుదేరి నామినేషన్ కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పివిఆర్ కళ్యాణమండపం ఎదురుగా ఇందిరాగాంధీ సభా ప్రాంగణంలో మీటింగ్ నిర్వహించనున్నట్లు దుర్గారావు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, కలకోట సహకార సంఘం అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు,పిల్లలమర్రి నాగేశ్వరరావు, చొప్పకట్లపాలెం సర్పంచ్ ఏర్రంశెట్టి సుబ్బారావు, మండల కాంగ్రెస్ నాయకులు నరసయ్య శాస్త్రీ, పల్లిపాటి తిరుపతి రావు, సురేష్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు భద్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం

**కెరటం న్యూస్ నవంబర్ 7 దుమ్ముగూడెం:**



భద్రాచలం నియోజకవర్గం లో ప్రస్తుత ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అభ్యర్థి పోదాం వీరయ్యని గెలిపించాలని కోరుతూ దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 6 గ్యారంటీలతో మారుమూల గ్రామాలలో విస్తృత ప్రచారం చేస్తున్నారు మంగళవారం దుమ్మగూడెం మండలం మారుమూల గ్రామలైనా కొత్తనారాయణరావుపేట గుర్రాలబైలి. అడవిరామారం పెద్ద అర్లగూడెం గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోరుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు (అబ్బులు) ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రజలను కలిసి ఆరు గ్యారంటీలు విశ్రుతంగాప్రచారం నిర్వహించారు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో అవకాశం ఇస్తే 6 గ్యారంటీలను అమలు చేసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్‌ను పెళ్లాడిన యువకుడు
### - ప్రేమకు లింగ బేధం లేదని నిరూపించుకున్న ఈ ప్రేమ జంట

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:**

ప్రస్తుత కాలంలో ప్రేమ పెళ్లిళ్లు పెరిగిపోతున్నాయి. కులం, మతంతో సంబంధం లేని ప్రేమ పెళ్లిళ్లు,ప్రేమ కోసం పెద్దలను ఎదురించి మూడు ముళ్లతో బంధాన్ని మరింత బలోపేతం చేయడం చూస్తున్నాము . అయితే ఇప్పటివరకు కులం, మతంతో సంబంధం లేని పెళ్లిళ్లు, వయసుతో సంబంధం లేని పెళ్లిళ్లు



సమాజంలో చూస్తూనే ఉన్నాము.కానీ ఈ పెళ్లి వాటన్నింటికి మించి ప్రత్యేకమైంది. ఎందుకంటే ఓ యువకుడు ట్రాన్స్ జెండర్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వినడానికి ఆశ్చర్యంగా వున్న ఇది నిజం. మండలంలో ప్రేమకు లింగ బేధం లేదని ఓ ప్రేమ జంట నిరూపించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని రావినూతల గ్రామ తూర్పు తండాకు చెందిన లావూరి గణేష్ ఎన్టీఆర్ జిల్లా నందిగామ డివిఆర్ కాలనీకి చెందిన పసుపులేటి దీపు అనే ఓ ట్రాన్స్ జెండర్ తో పరిచయం ఏర్పడి అది కాస్త ప్రేమగా మారి పెద్దలను ఎదిరించి వివాహం చేసుకున్నాడు. పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకోవడంతో తమకు ప్రాణహాని ఉన్నదని ఆ ప్రేమ జంట నందిగామ పోలీసులను ఆశ్రయించారు.